మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

మంగళవారం 25 మార్చి 2025 | పేజీలు : 8

## పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :నారాయణ పేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లో గల పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్షా సరళిని ఆమె పరిశీలించారు కేంద్రంలో విద్యార్థుల హాజరు శాతం గురించి సీ ఎస్ ను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలోని ఓ గదిలో బియ్యం బస్తాలు నిల్వ చేసిన స్థలంలోనే పెయింటింగ్ (కలర్) డబ్బాలు ఉండటం గమనించిన కలెక్టర్ వెంటనే వాటిని అక్కడి నుంచి తీసి వేయాలని ఆదేశించారు.



### చికిత్స అందించడంలో
# జిల్లా నెంబర్ వన్

జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



మహబూబ్ నగర్, మేజర్ న్యూస్: జిల్లాలో క్షయ వ్యాధి నియంత్రణ, రోగులకు చికిత్స అందించడం లో అన్ని సూచికల్లో జిల్లా మొదటి స్థానం లో ఉందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో ప్రపంచం క్షయ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో టి.బి రోగులకు అందించిన సేవలకు గాను రాష్ట్ర టి.బి. నియంత్రణ విభాగం నుండి జిల్లాకు మొదటి స్థానంలో నిలిచినందుకు కలెక్టర్ జిల్లా టి.బి.నియంత్రణ అధికారి,వైద్య సిబ్బందికి అభినందనలు తెలిపారు జిల్లాలో గత సంవత్సరం జనవరి నుండి డిసెంబర్ వరకు 2087 మంది టి.బి.లక్షణాలు ఉన్న రోగులను గుర్తించి 1218 రోగులకు చికిత్స అందించి టి.బి వ్యాధి నయం చేసినట్లు తెలిపారు అదే విధంగా 1767 మంది వ్యాధి లక్షణాలున్న రోగులకు వెయ్యి రూపాయలు చొప్పున ఆరు నెలల పాటు వారి అకౌంట్లో జమ చేయడం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు టి.బి.నియంత్రణ కు 100 రోజుల ప్రత్యేక కార్యక్రమం లో బాగంగా జిల్లాలో 2024 డిసెంబర్ 7 నుంచి మార్చి 24 వరకు రెండు మొబైల్ వ్యాన్ ల ద్వారా టి.బి లక్షణాలు ఉన్న.రోగులకు గ్రామ పంచాయతీ, సబ్ సెంటర్ స్థాయిలో తెమడ పరీక్షలు నిర్వహించి వారికి చికిత్స అందించి నట్లు తెలిపారు.అరెజన్ ఫార్మాసిటికల్ కంపెనీ లిమిటెడ్ సి ఎస్ ఆర్ కింద 1650 మంది టీబీ రోగులకు పోషకాహార బాస్కెట్ లను టి.బి.రోజులకు నెలనెలా అందించడం జరుగుతున్నట్లు తెలిపారు.టి.బి పరీక్షలు నిర్వహించేందుకు డి.ఎఫ్ ఎం.టి నిధుల ద్వారా పోర్టబుల్ ఎక్స్ రే కు జిల్లా కలెక్టర్ 20 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది జిల్లాలో టి.బి లక్షణాలు కనిపించిన రోగులు సమీప పి.హెచ్.సి,సబ్ సెంటర్ లో సంప్రదించి చికిత్సతీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా టి.బి.నియంత్రణ కు పాటు పడతానని అందరిచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ ఆదనపు కలెక్టర్ మోహన్ రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె కృష్ణ జిల్లా టి.బి నియంత్రణ అధికారి డాక్టర్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.
తొలుత ప్రపంచ టి.బి.దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లోని టి.బి.కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి టి.బి.నియంత్రణ పై మాట్లాడారు.టి.బి.జయించిన వారికి పుడ్ బాస్కెట్ లు ప్రధానం చేశారు.
ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా కె.కృష్ణ,జిల్లా టి.బి.నియంత్రణ అధికారి డా.మల్లికార్జున్, ఐ.ఎం. ఏ అధ్యక్షులు డా రామ్మోహన్,ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సంపత్ కుమార్,డా.శశికాంత్,జిల్లా సంక్షేమ అధికారిణి జరీనా బేగం,పల్మ నాలజినిస్ట్ డా.శరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- ప్రజావాణికి 125 అర్జీలు - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి




మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్: ప్రజావాణి లో వచ్చిన ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 125 దరఖాస్తులను స్వీకరించారు. అట్టి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో రెవెన్యూ,ల్యాండ్ సర్వే, ఇతర శాఖలకు సంబంధించిన
దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు.
అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ త్రాగు నీరు,విద్యుత్ సరఫరా ఇబ్బంది లేకుండా మండల ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలని అన్నారు.
రెండు రోజులుగా జిల్లాలో వర్షాలు, వడగళ్ళ కారణంగా మహబూబ్ నగర్ రూరల్, హన్వాడ,మూసా పేట,భూత్పూర్ మండలం లలో పంట నష్టం సంబంధించి ప్రాథమిక నివేదిక అందించినట్లు తెలిపారు.మండలం లో ఎంపిక చేసిన గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమం పనులు నెలాఖరు లోగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదపుటంచున పాఠశాల బస్సులు

-ప్రైవేట్ విద్యా సంస్థల నిర్లక్ష్యం -పట్టించుకోని ఉన్నతాధికారులు




జడ్చర్ల మేజర్ న్యూస్ : ఎక్కడో ఒక చోట ప్రమాదాలు చోటు చేసుకుంటున్నప్పటికీ ప్రైవేటు పాఠశాల యాజ మాన్యాల తీరులో ఎలాంటి మార్పు రావడం లేదు అనడానికి పై ఫోటో నిదర్శనంగా చెప్పుకోవచ్చు. కనిపిస్తున్న ఈ దృశ్యం జడ్చర్ల సిగ్నల్ గడ్డపై సోమవారం ఉదయం విద్యార్థులను పాఠశాలకు తీసుకు వెళ్తున్న ఒక ప్రైవేట్ స్కూల్ బస్సు. కాస్త పరిశీలనగా గమనిస్తే బస్సు వెనక భాగం అద్దం గానీ ఎలాంటి రక్షణ లేకుండా నడిపిస్తున్నారు.ఈ బస్సుకు వెనక ఒక పేరు సైడ్ కు ఇంకో పేరు ఉండడంతో ఇది ఏ పాఠశాలకు చెందిన బస్సో కూడా అర్థం కావడం లేదు. చిన్నపిల్లలు ఉండే ఈ బస్సులో ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని ఈ బస్సును గమనించిన వాళ్ళు ప్రశ్నిస్తున్నారు. ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న యాజ మాన్యంపై ఉన్నతాధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదు. ఇప్పటికైనా అధి కారులు స్పందించి పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు కోరుతున్నారు.



# పేటలో అగ్ని వీర్ ఎంపికకు ఉచిత స్టడీ తరగతులు ప్రారంభం



నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ : నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉచిత స్టడీ తరగతులను స్థానిక అశోక్ నగర్ లైన్స్ క్లబ్ భవనంలో సోమవారం ప్రారంబించారు. వారియర్స్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది అగ్ని వీర్ నోటిఫికేషన్ కు దరఖాస్తు చేసుకునే నిరుద్యోగ యువతకు ఉచితంగా స్టడీ తరగతులను నిర్వహి స్తున్నా రు. ఇప్పటికే ఎంతో మంది నిరుద్యోగ యువత వారియ ర్స్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వ ర్యంలో ఉచిత స్టడీ తరగ తుల ద్వారా అలాగే ఉచిత ఫిజికల్ ఫిట్నెస్ శిక్షణ ద్వారా రక్షణ సంబంధిత ఉద్యోగాల్లో రాణించారు. తాజాగా వెలువడిన అగ్ని నోటిఫికేషన్ దృష్టిలో ఉంచుకొని ఉచిత స్టడీ తరగతులను అశోక్ నగర్ లోని లయన్స్ క్లబ్ భవన్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ అంజనేయులు ఆర్మీ మాట్లాడుతూ ఉచిత శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 90862 71418 సంప్రదించాలని కోరారు. వెనకబడిన నారాయణపేట జిల్లాలో నిరుద్యోగ యువతను రక్షణ రంగంలో రాణించాలని తమ లక్ష్యమని తెలిపారు.

## ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సదర్భంగా కిట్లను పంపిణీ చేసిన భీష్మరాజ్ ఫౌండేషన్

**క్షయ వ్యాధి నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి - డాక్టర్ కె. రాజ్ కుమార్ రెడ్డి**






నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్: క్షయ వ్యాధి నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి సూచించారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా వైద్య, ఆరోగ్య కేంద్రంలో సోమవారం క్షయ వ్యాధి రోగులకు వ్యాధి నివారణకు సంబంధించిన కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణకు ప్రభుత్వంతో పాటు అందరూ కృషి చేయాలని అన్నారు. క్షయ వ్యాధి బారినపడిన వారు ఎప్పటికప్పుడు వైద్యుల సలహాలు తీసుకుంటూ వ్యాధి నయం అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంతకుముందు రాజ్ కుమార్ రెడ్డిని డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ కె.సౌభాగ్యలక్ష్మి, వైద్యులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాఘవేందర్ రెడ్డి, సూర్యకాంత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ప్రసాద్, అధిక సంఖ్యలో పారామెడికల్ సిబ్బంది, రోగులతో పాటు కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, హన్మంత్, శ్రీనివాస్ రెడ్డి, వై.సంతోష్, నర్సింహులు, ఎం.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కోళ్ల వ్యర్థాలతో కాలువ కలుషితం

రేవల్లి మేజర్ న్యూస్ : రేవల్లి గ్రామ పరిధిలో ఉన్న ఫారల లో మృతి చెందిన కోళ్లను వందల సంఖ్యలో రేవల్లి బొంతగట్టు కెనాల్ కాల్వలో గుర్తుతెలియని పౌల్ట్రీ యజమానులు పడేస్తున్నారు. గత వారంలో కూడా ఇలాగే బొంత గట్టు దగ్గర వేయగా పత్రిక లో వార్త రాగానే తహసీల్దార్ లక్ష్మి దేవి స్పందించి గ్రామ పారిశుధ్య కార్మికులు ద్వారా పుడిచి పెట్టడం జరిగింది. కానీ అవి ఏమి పట్టించు కోకుండా మళ్ళీ పౌల్ట్రీ రైతులు మళ్ళీ అదే ప్రదేశంలో వేశారు. దీంతో పంట పొలాలకు వెళ్లే సాగునీరులో కోళ్ల వ్యర్థాలతో కలుషితమై ప్రవహిస్తుంది. కొందరు రైతులు పంట పొలాల్లో పనులు చేసేటప్పుడు కొన్ని సందర్భాల్లో సాగునీటిని కూడా తాగుతుంటారు. వేసవిలో బడి పిల్లలు కాలువలో ఈత పడతారు. రోడ్డు మార్గం కెనాల్ కాల్వ ఉండడంతో వచ్చే దుర్వాసనకు వాహనదారులు భరించలేక ముక్కు మూసుకొని ప్రయాణించాల్సిన దుస్థితి ఏర్పడింది. దీనిపైన ఉన్నతాధికారులు స్పందించి ఫారం కోళ్ల పౌల్ట్రీ యజమానులకు, చికెన్ షాప్ యజమానులకు చనిపోయిన కోళ్లను సాగునీటి కాలువలో, జన సంసారం తిరిగే స్థలలో పడేయకుండ మట్టిలో పూడ్చాలనే అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చుట్టుపక్కల గ్రామస్తులు, రైతులు కోరారు.

## కోటకొండలో సిసి కెమెరాల ఏర్పాటుకు ముదిరాజ్ సంఘం 20 వేల ఆర్థిక సాయం



నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు కోసం కోటకొండ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో 20వేల ఆర్థిక సహాయాన్ని రూరల్ పోలీస్ స్టేషన్లో ఎస్సై రాముడు కు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై రాముడు కోటకొండ ముదిరాజ్ సంఘానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో ఇంకా చాలా ప్రముఖులు యువకులు ఉన్నారు వాళ్ళు కూడా వారికి తోచిన సాయం చేస్తే గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తే గ్రామాలు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్త పడవచ్చని అన్నారు. గ్రామంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎదురింటి శ్రీను ఎడ్ల రాజు దస్తప్ప కావలి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## అంబలి కేంద్రం ను ప్రారంభించిన ఎస్ఐ కుర్మయ్య...



నర్వ మేజర్ న్యూస్:నర్వ మండల పరిధిలోని జంగంరెడ్డిపల్లి గ్రామంలో అంబలి కేంద్రం ను ప్రారంభించిన ఎస్సై కురుమయ్య. హొటల్ అంజయ్య గ్రామ ప్రజల దాహాన్ని తీర్చేందుకు ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని మరియు రహదారిలో వెళ్లే వాళ్లకు అంబలి కేంద్రం తన సొంత ఖర్చుతో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి నర్వ మండల ఎస్సై కురుమయ్య ముఖ్యఅతిథిగా హాజరై ఎస్సై చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభించారు. ఎస్ఐ కుర్మయ్య అంజయ్య ను శాలువాతో సత్కరించి,అభినందించారు. అనంతరం ఎస్సై కురుమయ్య మాట్లాడుతూ గ్రామంలో సిసి కెమెరాలు అమర్చాలని గ్రామ పెద్దలకు తెలియజేశారు. సిసి కెమెరాలతో గ్రామాలలో దొంగతనాలు రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు సీసీ కెమెరాలతో కాపాడుకోవచ్చని ఎస్సై తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ విష్ణు, గ్రామ పెద్దలు ఎం భగవంతు,రాజేశ్వర్ రెడ్డి, రాజారెడ్డి, రవీందర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ రాములు, వడ్ల బాలస్వామి,ఎం సాయిలు, నరసింహులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.



## మూడవరోజు పదవ తరగతి పరీక్షలు ప్రశాంతం

**-విద్యార్థుల కోసం మల్దకల్ లో మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు**





మల్దకల్ మేజర్ న్యూస్: 2024-2025 విద్యా సంవత్సరం 10వ తరగతి వార్షిక పరీక్షలు మూడవరోజు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఎంఈఓ సురేష్ అన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ సురేష్ మాట్లాడుతూ ఉదయం మల్దకల్ మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థుల కోసం మండలంలో మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 180 విద్యార్థులు, ప్రైమర్ స్కూల్ 130 మంది విద్యార్థులు, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ మల్దకల్ లో 169 విద్యార్థులు హాజరైతే అందులో ఒకరు పరీక్ష కేంద్రానికి రాలేదని అన్నారు. మూడు పరీక్ష కేంద్రాలలో కలిపి 478 విద్యార్థులు 10 పరీక్ష రాస్తున్నారు. పదోతరగతి పరీక్ష కేంద్రాల వద్ద స్థానిక ఎస్సై నందికర్ ఆధ్వర్యంలో, కట్టుదిట్టమైన సిబ్బందితో భద్రత ఏర్పాట్లు చేశారని ఎంఈఓ సురేష్ తెలిపారు.

## జ్వారంలో హౌస్ అరెస్ట్ అయిన - ఆశా వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు కాంతమ్మ



మల్దకల్ మేజర్ న్యూస్: మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం గ్రామంలో ఆశా వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు కాంతమ్మ ను మల్దకల్ పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ముందస్తుగా కాంతమ్మను ఆదివారం అరెస్టు చేసి మల్దకల్ పోలీస్ స్టేషన్ కు తరలించిన విషయం తెలిసిన విషయమే. అందులో భాగంగానే మల్దకల్ ఎస్సై నందీకర్ సూచనల మేరకు ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ పోలీసులకు సహకరించాలని చెప్పడంతో, ఆశా వర్కర్ల మండల యూనియన్ అధ్యక్షురాలు కాంతమ్మ హైదరాబాద్ చలో కోటి కమిషనర్ రేట్ కార్యాలయం ముట్టడికి వెళ్లకుండా తన ఇంటిలోనే ఉన్నారు. మళ్లీ సోమవారం ఉదయం మల్దకల్ ఎస్సై. నందీకర్ సూచనల మేరకు వారి పోలీస్ సిబ్బంది బిజ్వారం గ్రామానికి చేరుకొని కాంతమ్మ ఇంటికి వెళ్లి పలు సూచనలు చేస్తూ పోలీసులకు సహకరించాలని అన్నారు.

## ముస్లిం యువకుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



కోసిగి మేజర్ న్యూస్: కోసిగి మున్సిపల్ పట్టణంలో రంజన్ పవిత్ర మాసం ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం లకు మోమిన్ పెట్ మదీనా మసీద్ దగ్గర ముస్లిం యువకుల ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ఉపవాసం ఉన్న ముస్లిం లకు ఇఫ్తార్ ఇచ్చారు ఇఫ్తార్ విందులో మోమిన్ పెట్ యువకులు నవాజ్ ఇమ్రాన్ ఫిరోజ్ ఇర్ఫాన్ మక్కా బాబా, హన్ను , ముజిబ్, రియాజ్ అహ్మద్ ,అజర్ మినాజ్, పయాజ్, సలీం మరియు స్థానిక మైనారిటీ నాయకులు మున్సిపల్ కార్పోరేటర్ ఇద్రీస్,ఆసిఫ్ విందులో పాల్గొన్నారు

# సికిల్ సెల్ అనీమియాపై అవగాహన,శిక్షణ కార్యక్రమం

**-జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి**





నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ కె. వి. స్వరాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో సికిల్ సెల్ అనీమియా పై అవగాహన మరియు శిక్షణా కార్యక్రమం వైద్యాధికారులకు నిర్వహించారు. ఈ సందర్భంగా డి .ఎం అండ్ హెచ్. ఓ మాట్లాడుతూ సికిల్ సెల్ అనిమియా జన్యుపరమైన లోపం వలన తల్లిదండ్రుల నుంచి పిల్లలకు సంక్రమిస్తుందని సాధారణంగా ఎర్ర రక్త కణాల జీవితకాలం 120 రోజులు ఉంటుందని కానీ సికిల్ సెల్ వ్యాధితో బాధపడే వారికి ఎర్ర రక్త కణాల జీవితకాలం 10-20 రోజులు మాత్రమే ఉంటుందని వీరు తరచుగా రక్తహీనత తో బాధపడుతుంటారని అన్నారు. శరీరంలో వివిధ అవయవాలకి రక్త ప్రసరణలో అడ్డంకులు కలగడం వలన అవయవాలు ప్రభావితం అవుతయాని , తరచుగా తీవ్రమైన నొప్పులతో, అంటూ వ్యాధులకు గురవుతారని తెలిపారు. ఈ వ్యాధి గిరిజనుల లో ప్రభలంగా వుంటుందని నాగర్ కర్నూల్ జిల్లాలో ఇప్పటివరకు 59,154 గిరిజనులకు సికిల్ సిల్ పిఓసి ( ప్రాథమిక పరీక్షలు) నిర్వహించి వారికి ఐడెంటి కార్డులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర శిక్షకులు ఆంకో హిమటాలజిస్ట్ డాక్టర్ రాధిక సికిల్ సెల్ బాధితుల, లక్షణాలు, ఇబ్బందులు, చికిత్స, జన్యు తెరపి, ఎముక మజ్జ మార్పిడి, గురించి వైద్యాధికారులకు అవగాహన కలిగించారు. రాష్ట్ర శిక్షకులు డాక్టర్ మధు వరుణ్ సికిల్ సెల్ బాధితుల ఫాలోఅప్స్, వారి తల్లిదండ్రులకు ఎటువంటి పరిస్థితులు వెంటనే డాక్టర్లను కలవాల్సిన పరిస్థితుల గురించి అవగాహన కలిగించాలన్నారు. సికిల్ సెల్ బాధితులు దివ్యాంగుల కోటా కిందికి వస్తారని వీరికి ప్రభుత్వం దివ్యాంగుల కు ఇచే అన్ని ఉచిత పథకాలు వర్తిస్థాయని మరియు భారత ప్రభుత్వం 2047 సంవత్సరం నాటికి భారతదేశంలో సికిల్ సిల్ బాధితులు లేకుండా చేయడమే లక్ష్యం పెట్టుకుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రోగ్రాం అధికారి డాక్టర్ హీనా, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ వెంకట దాస్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రదీప్, డాక్టర్ కృష్ణమోహన్, ఎపిడేమి యాలజిస్ట్ ప్రవలిక, డిపిఓ రేనయ్య,డి.డి.ఎం లు సందీప్ రావు, నవీన వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు , జిల్లా ఆసుపత్రి చిన్నపిల్లల వైద్యులు, ఫార్మసిస్టు పాల్గొన్నారు.

# అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్



నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ : జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వ ర్యంలో కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రారంభించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రజల కోసం రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు అంబలి ఏర్పాటు చేయడం పట్ల రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినం దించారు. వేసవిలో వడదెబ్బ తగలకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణి కి వచ్చే ప్రజలు, మిగతా వాళ్ళు అందరూ వేసవిలో చల్లద నానికి అంబలి తాగాలని ఆమె తెలిపారు. ఈ కార్య క్రమంలో కలెక్టరేట్ ఏవో జయసుధ, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కె. సుదర్శన్ రెడ్డి, లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు ఆత్మారాం ఏడ్కే, కన్న జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 7వ తేదీ నుండి పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం

**-మూల్యాంకన కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించిన - డీఈవో రమేష్ కుమార్**





నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం ఏప్రిల్ 7వ తేదీ నుంచి ప్రారంభం కానుందని, అందుకు అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేయాలని డిఇఓ రమేష్ కుమార్ అధికారులకు సూచించారు. సోమవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు కానున్న పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకన కేంద్రాన్ని డిఇఓ రమేష్ కుమార్ సందర్శించారు.ఇప్పటివరకు వివిధ జిల్లాల నుంచి నాగర్ కర్నూల్ జిల్లాకు చేరిన పదో తరగతి జవాబు పత్రాలను భద్రపరిచిన గదికి వేసిన సీల్ నుడిఇఓ పరిశీలించారు.

ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ... మూల్యాంకన కేంద్రంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, మూల్యాంకనం చేసే ఉపాధ్యాయులకు కావలసిన బెంచీలు కుర్చీల ఏర్పాట్లతో పాటు, జవాబు పత్రాల కోడింగ్ తదితర అంశాలపై చర్చించారు. మూల్యాంకనం కోసం వచ్చే ఉపాధ్యాయులకు ఇబ్బందులు కలగకుండా తాగునీరు, ఫ్యాన్లు ఏర్పాటు , ఎవరైనా అనారోగ్యానికి గురైతే ప్రథమ చికిత్స అందించేందుకు వైద్యారోగ్య శాఖ ద్వారా ఏఎన్ఎం, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, తిరిగి 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు స్పాట్ నిర్వహించేలా ఈ సమయంలో ఇతర వ్యక్తులను లోనికి అనుమతించరాదని, స్ట్రాంగ్ రూమ్ వద్ద డ్యూటీలో ఉన్న బందోబస్తు పోలీసుకు సూచించారు. మూల్యాంకన విధానాన్ని పరిశీలించేందుకు అన్ని గదుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఎస్ఎస్సి స్పాట్ కు పకడ్బందీ ఏర్పాటు చేయాలని డిఇఓ సూచించారు. డీఈఓ వెంట పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, సహాయ అధికారి సత్యనారాయణ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు తదితరులు ఉన్నారు.

# నలుగురు బాల కార్మికులు పాఠశాలలో చేరిక

**ప్రధానోపాధ్యాయులు అరవింద్**



లింగాల,మేజర్ న్యూస్: మండల పరిధిలోని యుపిఎస్ అప్పాయిపల్లి పాఠశాలలో సోమవారం నలుగురు బాలకార్మికులు చేర్పించినట్లు కోనేరు సంస్థ ఏరియా కో ఆర్డినేటర్ శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. గ్రామానికి చెందిన అతినరపు శంతయ మహేశ్వరి దంపతులకు 5 మంది బాలికలు కలరు.కూలి చేసేందుకు హైదరాబాదు వలస వెళ్ళి ఇటీవల స్వగ్రామానికి వచ్చారు. బాలకార్మికులను గుర్తించిన కోనేరు సంస్థ ఏరియా కో ఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్ చైల్డ్ హెల్ప్ లైన్ కు సమాచారం అందజేశారు. స్పందించిన చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ ప్రమీల గ్రామానికి చేరుకుని గ్రామ పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, అంగన్వాడి టీచర్లు రామేశ్వరమ్మ, కోనేరు సంస్థ ఏరియా కో ఆర్డినేటర్ శ్రీనివాస్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ పర్వతాలు,కృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరవిందు సమక్షంలో ఇంటికి వెళ్ళి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.ఆనంతరం స్థానిక అప్పాయిపల్లి. పథమికొన్నత పాఠశాలలో శివ(1వ తరగతి ) రేణుక ( 5వ తరగతి) భవిత 2 వ తరగతి ) కవిత (5వ తరగతి)లో చేర్చుకున్నట్లు హెచ్ యం అరవింద్ తెలిపారు.

# రామాలయానికి వేలం పాట ద్వారా రు. 1లక్ష 32 వేలు ఆదాయం



లింగాల,మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన లింగాలలో గల శ్రీ కోదండరామ స్వామి ఆలయానికి టెంకాయలు, తైబజార్,లడ్డూ వేలం పాట ద్వారా రు. 1లక్ష 32 వేలు ఆదాయం వచ్చింది. శ్రీ రామనవమికి స్థానిక రామలయంలో జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా టెంకాయలు అమ్మడానికి, ట్రైబల్ వసూలు చేసేందుకు సోమవారం గ్రామ సచివాలయంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పూజారి భాస్కర్ అధ్యక్షతన వేలం పాట కార్యక్రమాన్ని నిర్వహించారు. టెంకాయల వేలంలో పాల్గొన్న కొన్సర్తి నిరంజన్ అత్యధికంగా 80 వేల రూపాయలు పాడి సొంతం చేసుకున్నాడు. తై బజార్ వసూలు చేయడానికి గాను రు.40 వేలకు గోపిసెట్టి సాయి కుమార్ తీసుకోగా, లడ్డు ప్రసాదం విక్రయానికి మసున శంకర్ రు.10 వేలకు కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు పూజారి భాస్కర్ మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగి పురాతన శ్రీ కోదండరామస్వామి ఆలయంలో అనాదిగా వస్తున్న సంస్కృతి సాంప్రదాయాలను ఆచారాలను పాటిస్తూ బ్రహ్మోత్సవాల నిర్వహణకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలుపరుస్తున్నట్లు తెలిపారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. వేలంపాట ద్వారా వచ్చిన ఇట్టి ఆదాయాన్ని దేవాలయం అభివృద్ధికి, బ్రహ్మోత్సవాల నిర్వహించేందుకు వినియోగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మల్లీ శంకరయ్య, కంప స్వామి, రమణ, ఉప్పరి శివ, వెంకటేష్ , శ్రీను, ప్రణయ్, మహర్షి ,పృధ్వీరాజ్, నరసింహ వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకం కోసం దరఖాస్తు చేసుకోండి

**జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ నిజామొద్దీన్**



కల్వకుర్తి మేజర్ న్యూస్ : రాజీవ్ యువ వికాసం పథకం కోసం నిరుద్యోగ యువతీ యువకులు దరఖాస్తు చేసుకోండని నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ నిజామొద్దీన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 6 వేల కోట్లతో ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకం లో అర్హులైన యువకులకు లక్ష నుండి రూ.4 లక్షల రుణం మంజూరు చేయనుందన్నారు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన యువత ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఏప్రిల్ 5 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల చివరి తేదని తెలిపారు, 60 నుంచి 80 శాతం వరకు సబ్సిడీ ప్రభుత్వం ఇస్తుందని, ఈ పథకం ద్వారా తెలంగాణ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన 5 లక్షల మంది నిరుద్యోగులు లబ్ధిపొందనున్నారన్నారని నిజాముద్దీన్ పేర్కొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
25 మార్చి 2025

# జిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతున్న పది పరీక్షలు

## -పరీక్షలు నిర్వహణలో చీఫ్ సూపరింటెండెంట్ పాత్రే అత్యంత కీలకం - డిఇఓ రమేష్ కుమార్




నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : నాగర్ కర్నూల్ జిల్లాలో 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని, సోమవారం నిర్వహించిన ఇంగ్లిష్ పరీక్షకు 10,562 మంది విద్యార్థులకు గాను, 10,537 మంది విద్యార్థులు హాజరుకాగా, 25 మంది విద్యార్థులు నేటి ఆంగ్ల పరీక్షకు గైర్హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, తాడూరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పదో తరగతి ఇంగ్లిష్ పరీక్షల నిర్వహణను డిఈఓ రమేష్ కుమార్ సోమవారం సందర్శించారు.పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల సమక్షంలో ప్రశ్నపత్రాల ఓపెన్ చేసే ప్రక్రియను డిఈఓ పరిశీలించారు.ఎలాంటి సమస్యలు తలేత్తకుండా పరీక్షలను అత్యంత సజావుగా కొనసాగించాలని చీఫ్ సూపరింటెండెంట్ ల కు ఆదేశించారు.జిల్లావ్యాప్తంగా 60 పరీక్ష కేంద్రాల్లో పది పరీక్షలు అత్యంత ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని తెలిపారు.అంతకుముందు ఉదయం 8 గంటలకు డిఈఓ కల్వకుర్తి పోలీస్ స్టేషన్ నుంచి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలోని 60 పరీక్షా కేంద్రాల సియస్,డివోలతో సెట్ కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు.10వ తరగతి పరీక్షల నిర్వహణలో చీఫ్ సూపరింటెండెంట్ పాత్రే కీలకమని, పదవ తరగతి పరీక్షల విధుల్లో అలసత్వం ప్రదర్శించకుండా అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్ నుండి కల్వకుర్తి పట్టణంలోని 8 పరీక్ష కేంద్రాలకు, నేటి ఆంగ్ల పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రాల తరలింపు ప్రక్రియను డీఈవో పరిశీలించారు.సరైన కోడ్ నెంబర్ ను సరిచేసుకొని ప్రశ్నపత్రాల తరలింపు ప్రక్రియను కొనసాగించాలని డిఇఓ సూచించారు.విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతనే పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లోకి ఏ ఒక్కరు కూడా సెల్ ఫోన్ తీసుకురావడానికి వీళ్ల లేదని డిఇఓ స్పష్టం చేశారు.

విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, తదితర సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు.నేటి ఆంగ్ల పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 34 పరీక్ష కేంద్రాలను 4 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని ఈ సందర్భంగా తెలిపారు. పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, మండల విద్యాధికారులు భాస్కర్ రెడ్డి, శంకర్ నాయక్, చంద్రుడు నాయక్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# క్షయ,టీ.బి నిర్మూలనలో అందరూ సహకరించాలి

**-క్షయ రహిత జిల్లాగా చేయడమే లక్ష్యం**

**-జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి కే.వి.స్వరాజ్య లక్ష్మి**







నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : క్షయ,టీ.బి నిర్మూలనలో అందరూ సహకరించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి కే.వి.స్వరాజ్య లక్ష్మి కోరారు. జిల్లా పరిషత్ కార్యాలయ ( పాత కలెక్టరేట్) ఆవరణలో నేడు ప్రపంచ క్షయ వ్యాధి, టీబి నిర్మూలన దినం సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి జెండా ఊపి ప్రారంభించారు. అదేవిదంగా అందరిచే క్షయ నిర్మూలనయే ప్రతి ఒక్క వైద్య సిబ్బంది జీవిత ఆశయమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డి.ఎం.హెచ్.ఓ కే వి స్వరాజ్య లక్ష్మి మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలు ఏర్పడిన రెండు వారాల నుంచి ఎడతెరిపిలేని దగ్గు, సాయంత్రం పూట జ్వరం రావడం, బరువు మరియు ఆకలి తగ్గిపోవడం, పళ్ళలో రక్తం పడడం తదితర లక్షణాలు కనిపిస్తాయని క్షేత్రస్థాయి వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కలిగించాలనితెలిపారు. ప్రధాన మంత్రి టి.బి.ముక్త్ భారత్ అభియాన్ వందరోజుల నిక్షయ్ శివిర్ లో 250 క్యాంపులు నిర్వహించి 1,37,325 అనుమానితులను(మధుమేహ వ్యాధిగ్రస్తులు, పొగ తాగేవారు, క్షయవ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులు, మద్యపానం చేసే వారు తదితర) పరీక్షించి, ఎక్స్ రే 7717 , సీబీ నాట్ కళ్లె పరీక్షలు 2061, మైక్రోస్కోపిక్ కళ్ళే పరీక్షలు 250 మందికి జరిపి కొత్తగా 511 క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి, వెంటనే చికిత్స ప్రారంభించిన్నట్లు తెలిపారు. క్షయ వ్యాధి సంపూర్ణ చికిత్సతో పూర్తిగా నయమవుతుందని క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రతినెల మంచి పౌష్టికాహారం తీసుకోవడానికి ప్రతినెల వారి బ్యాంక్ అకౌంట్ లో వెయ్యి రూపాయలు జమ చేస్తున్నామని తెలిపారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద అపోలో హాస్పిటల్ వారు, నాట్కో ఫార్మసూటికల్ కంపెనీ వారు నిక్షయ మిత్ర గా జిల్లా కలెక్టర్ తో ఒప్పందం చేసుకున్నారని అన్నారు. ఈ రెండు సంస్థలు ప్రతినెల క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్టును అందజేస్తున్నాట్లు తెలిపారు . వీటిని వాడడం వల్ల క్షయ వ్యాధిగ్రస్తులు తొందరగా కోలుకుంటారని అన్నారు ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య సంస్థ -అవును మనము టి .బి ని అంతం చేయగలం- అనే అంశాన్ని ప్రతిపాదించిందని ఈ వందరోజుల నిక్షయ్ శివిర్ కార్యక్రమంలో ఉత్తమ ఎస్ టి ఎల్ ఎస్ గా రాజ్ కుమార్ నాగర్ కర్నూల్ జిల్లా నుండి రీజినల్ డైరెక్టర్ డాక్టర్అనురాధ మరియు జాయింట్ డైరెక్టర్ రాజేశం నుండి అవార్డు అందుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ వెంకట దాస్, ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రవికుమార్, వైద్యాధికారులు డాక్టర్ సంతోష్ అభిరామ్, డాక్టర్ వాణి, డి పి ఒ రేణయ్య,ఎం ఎల్ హెచ్ పి లు, పర్యవేక్షణ సిబ్బంది, ఎస్ టి ఎస్ శ్రీను, ఆరిఫ్ ఖాన్, ముక్తార్, ఎస్ టి ఎల్ ఎస్ రాజ్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ సత్యారెడ్డి, ఎన్.ఎం.లు పాల్గొన్నారు.

# నేడు జల్సా షబే ఖదర్ వేడుకలు

## - మౌలానా అబిద్ హుస్సేన్ - ధార్మిక సందేశం



మహబూబ్నగర్ మేజర్ న్యూస్: జిల్లా కేంద్రం మినీ ట్యాంక్ బండ్ సమీపంలోని ఇబ్రహీం మసీదులో రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని నేడు (మంగళవారం) రాత్రి జల్సా షబే ఖదర్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు అంజుమనే బజ్మే ఖాద్రియా కాజ్మియ జిల్లా అధ్యక్షులు జహంగీర్ పాషా ఖాద్రీ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. తరావీ నమాజ్ అనంతరం షబే ఖాదర్ వేడుకలు ప్రారంభమవుతాయని తెలిపారు. మహమ్మద్ తాజుద్దీన్ అధ్యక్షతన జరిగే ఈ వేడుకల్లో కొత్తకోటకు చెందిన ప్రముఖ ధార్మికవేత్త మౌలానా ఆబిద్ హుస్సేన్ ఖాద్రీ పాల్గొని ధార్మిక సందేశం ఇస్తారని తెలిపారు. ఈ షబే ఖదర్ వేడుకల్లో ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

# మహబూబ్ నగర్ వాసి జగన్నాథ్‌కు డాక్టరేట్





మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :ఎస్ వి ఎస్ మేడికల్ కళాశాల లో దశాబ్దకాలానికి పైగా అధ్యాపకునిగా పనిచేస్తున్న నారుమళ్లు జగన్నాథ్ సావీత యూనివర్సిటీలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి షీలా పర్యవేక్షణలో "ఎవాల్యూషన్ అఫ్ యాంటీ - దియాబెటిక్ ఆక్టివిటీ అఫ్ హైప్టిస్ సులేవేవోలెన్స్ సీడ్ అండ్ కోక్సినియా గ్రాండిస్ ఫ్రూట్ ఎక్స్ట్రాక్ట్స్ ఆన్ దియాబెటిక్ రాట్స్" అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టాను పోదారని సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ " హైప్టిస్ అండ్ కోక్సినియా లో ఉన్న బయో ఆక్టివ్ కంపౌండ్స్ రక్తం లో గ్లూకోస్ స్థాయి ని వివిధ పద్ధతులతో నియంత్రణ చేస్తాయని, ఇన్సులిన్ యొక్క స్రవాన్నీ ని పెంచడం తో పాటు గ్లూకోస్ అబ్సరొప్షన్ నియత్రనిచడం లో దోహదపడతాయని. న్యూట్రాసిటీకాల్స్ మన డియాబెటిక్ ప్లాన్ లో అనుసంధానం చేయడం ద్వారా గ్లూకోస్ కంట్రోల్ ఇంప్రూవ్ చేయటం తో పాటు, డయాబెటిస్ ద్వారా కలిగే వివిధ కాంప్లికేషన్స్నను నివారించవొచ్చు తెలిపారు.

జగన్నాథ్ కుటుంబ నేపథ్యం నగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల్ లోని మాచారం గ్రామానికి చెందిన నారుమళ్లు హుసేనమ్మ అనంతయ్య దంపూతల కుమారుడు.నారుమళ్లు జగన్నాథ్ గారి తండ్రి నారుమళ్లు అనంతయ్య, వృత్తి రీత్యా పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం లో చేరి అంచలంచలుగా పదోన్నతలు పొంది డివిషనల్ పంచాయత్ అధికారిగా 2012 ఎప్రిల్ 30 లో పదవి వీరమణ పొందారు. అనంతయ్య కు 5 మంది కుమారులు. నాలుగో కుమారుడు జగన్నాథ్, యస్ వి యస్ మెడికల్ కాలేజీ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఫార్మకాలజీ డిపార్ట్మెంట్ లో భత్యాలు నిర్వహిస్తూ డాక్టరేట్ పట్టా పొందాడు. విద్యాభ్యాసం :-జగన్నాథ్ 1 నుంచి 10వ తరగతి వరకు నలంద విద్యాలయ పాఠశాలలో పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ ను న్యూ విషన్ జూనియర్ కాలేజీ, మహబూబ్ నాగర్ లో చదివారు.పోస్ట్ గ్రాడ్యుయేట్, మెడికల్ ఫార్మకాలోజీ , ఎస్ వి ఎస్ మెడికల్ కాలేజీ లో పూర్తి చేశారు .పీహెడీ సవిత యూనివర్సిటీ, చెన్నై లో పూర్తి చేశారు.ఈయన చేసిన పరిశోధనా పత్రాలు పలు జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి.

# ఆలయ నిర్మాణానికి విరాళం



నవాబుపేట్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని తీగలపల్లి గ్రామంలో కొన్నాళ్లుగా శ్రీశ్రీశ్రీఆంజనేయస్వామి ఆలయ నిర్మాణం గ్రామస్తులు,ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి.సోమవారం తీగలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నేతి కొప్పుల ఆశన్న ఆలయ నిర్మాణానికి 11వేల రూపాయలను విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో చెన్నయ్య, బాలయ్య,బుచ్చయ్య,వెంకటస్వామి,రాఘవేందర్,కృష్ణయ్య,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన బీజేపీ నాయకుడు



అడ్డాకుల, మేజర్ న్యూస్ :అడ్డాకుల మండల పరిధిలోని కందూరులో తుంగ రంగమ్మ చనిపోవడంతో బీజేపీ మాజీ జిల్లా అధికార ప్రతినిధి మున్నూరు రమేష్ సోమవారం స్థానిక నాయకులతో కలిసి మృతురాలికి నివాళి అర్పించి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సాయం అందజేశారు. నివాళి అర్పించిన వారిలో గట్టు ఆంజనేయులు గౌడ్, నేరుడు కొమ్మ మల్లేష్, తుంగ మన్నెం కొండ, తుంగ రాములు, అంజమ్మ, లక్ష్మణ్, శ్రీను, జానీ తదితరులు ఉన్నారు.

# లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు పైన అవగాహన ఉండీ మాట్లాడుతున్నారా

## అప్పటి ఇంజనీర్లను అడిగి తెలుసుకోండి..



జిల్లేడు– చౌదరి గూడెం, మేజర్ న్యూస్:( మార్చి. 24):. మండల పరిధిలోని లక్ష్మి దేవి పల్లి ప్రాజెక్ట్ గురించి కొందరు నాయకులు ప్రాజెక్ట్ పై సంపూర్ణ అవగాహన లేక మాట్లాడి నారని సోమవారం నాడు స్థానిక బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు సయీద్ హఫీజ్ విలేకరుల సమావేశంలో ఆయన అన్నారు. అనంతరము మాజీ సర్పంచ్ ల సంఘము అధ్యక్షుడు మీది గడ్డ బాబూరావు మాట్లాడుతూ లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు ఇక్కడ కట్టాలి ఎంతో ఎతూ ఉందిఅని మాజీ ముఖ్యమంత్రి కె సి ఆర్ చేపెంతవరకు ఎవ్వరికీ తెలియదు అని ఆయన తెలిపారు. లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు కు నీళ్ళు రావాలంటే కృష్ణా నది నుండి ఎత్తి పోతల ద్వారా నీళ్ళు తీసుకు రావాలి అని కే సి ఆర్ తెలిపారని ఆయన అన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల కింద (6) రిజర్వాయర్లను కట్టాలని అన్ని అనుమతులు మంజూరు చేశారు. నార్లపూర్. ఎదుల. వట్టెం. కరివెన. ఉద్దండపూర్ లు రిజర్వాయర్లు 90. శాతము పనులు కంప్లీట్ అయాయాని మీది గడ్డ బాబూరావు అన్నారు. ఈ ఒక్క ప్రాజెక్టు మాత్రం అప్పటి పరిస్థితు లు దేశ వ్యాప్తంగా కరోనా వచ్చి నందుకు ఇక్కడ ప్రాజెక్టుకు 5. వేల కోట్లు మంజూరు చేశారు అని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టు లకు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అని నామకరణము చేసినారు అని ఆయన తెలిపారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వము లో 5. రిజర్వాయర్లను పూర్తిగా చేశామని ఆయన అన్నారు. ప్రస్తుతము ఈ ఒక్క ప్రాజెక్టును కట్టండి ఆయన తెలిపారు. ఇక్కడ ఎవ్వరు ఏమి చేయలేదు అంటే ఊరుకునేది లేదు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ పదకంటీ వెంకటేశ్. సింగిల్ విండో డైరెక్టర్ జబ్బార్. కొండి యాదాయా. బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు ధీమా గణేశ్. మాజీ ఎం పి టి సి రాములు. ఇంద్రా నగర్ జబ్బార్. గొల్ల శ్రీను. హెూటల్ అజ్మెరి తదితరులు పాల్గొన్నారు.

# పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి లను కలిసిన నూతన మార్కెట్ కమిటీ చైర్మన్





శంకర్పల్లి మేజర్ న్యూస్ (మార్చి 24) కాంగ్రెస్ ప్రభుత్వం మార్కెట్ యార్డుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని శంకర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం రోజున పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి లను ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై నమ్మకం ఉంచి మార్కెట్ కమిటీ చైర్మన్గా అవకాశం ఇచ్చినందుకు శాలువా కప్పి కృతజ్ఞతలు తెలిపారు. శంకర్పల్లి మార్కెట్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి, నాయకులు రఘునందన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పదేవాలయానికి సింగిల్‌విండో మాజీ చైర్మన్ రూ. 2,22,222/–ల విరాళం

★విరాళదాత సింగిల్‌విండో మాజీ చైర్మన్‌ను సత్కరించి కృతజ్ఞతలు తెలిపిన ఆలయకమిటీసభ్యులు



నందిగామ, మేజర్‌న్యూస్ (మార్చి 24): నందిగామ మండల కేంద్రం సమీపంలో నిర్మితమవుతున్న అయ్యప్పదేవాలయానికి చేగూర్ సింగిల్‌విండో మాజీ చైర్మన్, దేవాలయ కమిటీ సభ్యులు చేగుర్ మాజీ సర్పంచ్ మామిళ్ళ పాండయ్య కుమారుడు మామిళ్ళ విఠల్ 2లక్షల 22వేల 222 రూపాయల విరాళం అందజేశారు. ఈమేరకు నందిగామ మండల కేంద్రం సమీపంలోని అయ్యప్ప దేవాలయాన్ని ఆయన సందర్శించి పునఃనిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం స్వామివారి ఆలయ పునర్ నిర్మాణానికి తన వంతుగా 2,22,222 రూపాయల విరాళం ప్రకటించి విరాళంను ఆలయకమిటి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తిభావాలతోనే సమాజంలో శాంతి విరాజిల్లుతుందని, ప్రతి ఒక్కరు అయ్యప్ప దేవాలయ పునఃనిర్మాణంలో భాగస్థులు కావాలని కోరారు. అనంతరం ఆలయ పునఃనిర్మాణానికి విరాళం అందజేసిన మామిళ్ళ విఠల్‌ను ఆలయకమిటి సభ్యులు, నాయకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, చేగూరు సింగిల్ విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్, నందిగామ సింగిల్‌విండో చైర్మన్ తోట రాజగోపాల్, ఆలయ కమిటీ సభ్యులు జిల్లెల్ల బాల్‌రెడ్డి, లక్ష్మయ్య యాదవ్, చెక్కల ఎల్లయ్య, హరిజీవన్, బంటారం సుదర్శన్ గౌడ్, నవాబ్‌పేట్ శేఖర్ గౌడ్, నారాయణ గౌడ్, దేపల్లె కుమార్ స్వామి గౌడ్, దేపల్లె అశోక్ గౌడ్, మాజీ సర్పంచులు, నాయకులు జిల్లెల వెంకటరెడ్డి, జెట్ట కుమార్, బండి నీలమ్మ రాజు, రాజు నాయక్, జె.కె. నర్సింహ్మా, బుయ్యని మల్లేష్‌గౌడ్, నారాయణ గౌడ్, ఎద్దుల శ్రీకాంత్ గౌడ్, బంటారం జంగయ్య గౌడ్, కుమార్ గౌడ్, వడ్ల శ్రీనివాస్ చారి, సుధాకర్, లింగం, బండి బుచ్చయ్య, యాదగిరి, నాగేందర్, నర్సింహ్మా, నాగరాజు, శ్రీనివాస్, బండి రమేష్, నిరంజన్ గౌడ్, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన తెలుగు పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న సూర్య నారాయణమూర్తి



బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 24):వైదిక బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో నాదర్గుల్లోని కార్యాలయంలో ఆదివారం శ్రీ విశ్వవసు నామ సంవత్సర పంచాంగాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త బ్రహ్మశ్రీ డాక్టర్ కాకునూరి సూర్యనారాయణ మూర్తి చేతుల మీదగా ఆవిష్కరించారు. షష్ఠగ్రహ కూటమి కారణంగా ఏర్పడే సమస్యలను ఎదురుకోవడం కోసం వేద పారాయణం చేయాలని లలిత విష్ణు సహస్రనామ పారాయణాయలు చేయాలని ముఖ్య అతిథి బ్రహ్మశ్రీ కె. సూర్యనారాయణ మూర్తి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మూర్తి శర్మ అనంతునీ జగన్నాథ శర్మ, ప్రభాకర్ శర్మ,రవి నారాయణమూర్తి శర్మ, ప్రకాశ శర్మ, వెంకటేశం తో పాటు కార్యవర్గ సభ్యులు పలువురు ఆధ్యాత్మికవేత్తలు గురువులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో కూడ ఆశాలకు నిరాశే మిగిలింది

- గత పదేండ్లుగా బిఆర్‌ఎస్ ప్రభుత్వ హాయంలో ఆశాలకు ఇచ్చిన హామిలు నెరవేర లేదు
- తమ సమస్యలను శాంతియుతంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళజూసిన ఆశాల ముందస్తు అరెస్ట్ అప్రజాస్వామికం
- **2023** అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆశాకార్యకర్తలకు నెలకు రూ.**18**వేల కనీస వేతనం అమలుచేస్తామని హామిలిచ్చి.. నేడు పట్టించుకోకపోవడం సమంజసం కాదు : సిఐటియు ఆమనగల్లు డివిజన్ కన్వీనర్ పెంటయ్య




తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 24): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం తమ ఇబ్బందులు తొలగిపోయి ఉద్యోగ భద్రత లభిస్తుందని ఆశించిన ఆశా కార్యకర్తలకు గడి చిన 11యేండ్ల కాలంగా పాలక ప్రభుత్వాల ఉదాసీనత మూలంగా అనేక అగచాట్లు తప్పడం లేదని ిఐటియు ఆమనగల్లు డివిజన్ కన్వీనర్ జె. పెంటయ్య ఆవేదన వ్యక్తం చేశారు.గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఆశా కార్యకర్తలకిచ్చిన హామిలను పదేండ్ల అధికారంలో పట్టించుకోకపోగా నేటి కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఆశాల సమస్యలను పెడచెవిన పెట్టి, తమ సమస్యలను శాంతియుతంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళజూసిన ఆశా కార్యకర్తలను మహిళలని చూడకుండ పోలీసులచే అక్రమంగా ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని ఆయన మండిపడ్డారు.ఆశాకార్యకర్తల సమస్యల పరిష్కారానికై సిఐటియు రాష్ట్ర కమిటి పిలుపుమేరకు సోమవారం చేపట్టిన ఆశా కార్యకర్తల ఛలో హైద్రాబాద్‌కు కమీషనర్ కార్యాలయం ముందు ధర్నాకు తరలుతున్న తలకొండపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల ఆశా కార్యకర్తలను పోలీసులు ముందస్తు అరెస్ట్‌చేశారు. ఈ మేరకు తలకొండపల్లి పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్న సిఐటియు ఆమనగల్లు డివిజన్ కన్వీనర్ పెంటయ్య పోలీసు అధికారులతో మాట్లాడిన అనంతరం ప్రభుత్వ వైఖరిని ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామిలను నెర వేర్చకనే మట్టిలో కలిసిపోగా 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆశా కార్యకర్తలకు నెలకు 18వేల రూపాయల కనీస వేతనం అమలు చేస్తూ పిఎఫ్, ఈఎస్‌ఐ సదుపాయాలను కల్పిస్తామని నమ్మబలికిన కాంగ్రెస్ నేడు ఇచ్చిన హామిని తుంగలో తొక్కి శాంతియుత నిరసన చేపట్టాలనుకున్న ఆశా కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్‌చేయించడం దుర్మార్గమైన చర్య అని పెంటయ్య విమర్శించారు.ఆశాలకు ఇచ్చిన హామిలను వెంటనే నెరవేర్చకపోతే గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం మిదిరిగానే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పతనం కాకతప్పదని, ఆశాల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం జరిగేంతవరకు సిఐటియు ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు సాగిస్తుందని పెంటయ్య ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఆశాకార్యకర్తల సంఘం తలకొండపల్లి మండల ప్రధాన కార్యదర్శి శిరీష, గట్టుప్పలపల్లి పిహెచ్‌ఎస్ ప్రధాన కార్యదర్శి సుజాత, ఆశాకార్యకర్తలు నర్సమ్మ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

★ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అద్యక్షుడు పల్లాటి రవీందర్

★ లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ




మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 24) : రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఆ పార్టీ నోముల గ్రామశాఖ అధ్యక్షుడు పల్లాటి రవీందర్ అన్నారు. మండల పరిధిలోని నోముల గ్రామంలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్ల కాలంలో రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పేదలకు ఒరగబెట్టిందేమిలేదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆహార భద్రతలో భాగంగా రేషన్ కార్డుదారులకు ఉగాది నుండి సన్నబియ్యం పథకాన్ని అమలు చేస్తుందని, తెల్ల రేషన్ కార్డు కలిగిన పేదలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి కందకట్ల ఇంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు దూసరి శ్రీనివాస్ గౌడ్, పల్లాటి భాస్కర్, మాజీ సర్పంచ్ వల్లూరి ముత్యమయ్య, మాజీ ఎంపిటిసి పల్లాటి జయానందం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పల్లాటి జంగయ్య, గంట కృష్ణ, వల్లూరి కవిత, పల్లాటి శారదమ్మ, సీనియర్ నాయకులు పల్లాటి బాల్‌రాజ్, పాశం వెంకటేష్ గౌడ్, కందకట్ల జైపాల్ రెడ్డి, యంపల్ల తిరుమల్ రెడ్డి, పల్లాటి యాదయ్య, మంగళారం రాజు, మహేష్, పల్లాటి రవి, కసరమోని రాజేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదరమోని హరీష్, ఉపాధ్యక్షులు పల్లాటి రమేష్, ఐతరాజు రాజు, ప్రధాన కార్యదర్శి పల్లాటి రమేష్, నల్ల భరత్, పల్లాటి శ్రీనివాస్, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు విధులపై విద్యార్థులకు అవగాహన

**-జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్ నమోదు విధానం -శాంతి భద్రతల పరిరక్షణ, సైబర్ నేరాలు జాగ్రత్తలు బాల్య కార్మిక వ్యవస్థ, బాల్య వివాహలు , పోలీస్ చట్టాలు -ఎస్సై ఎస్ఎం. నవీద్**






కృష్ణ మేజర్ న్యూస్ :మండలంలోని పోలీస్ స్టేషన్ పరిధిలోని కున్సి లోని జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు పాఠ్యాంశంలో భాగంగా సోమవారం ఉదయం కృష్ణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై నవీద్ ఆధ్వర్యంలో
పోలీస్ స్టేషన్లో పోలీసులు నిర్వహించే విధుల పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ
పోలీసులు నిర్వర్తించే విధుల పైన, అత్యవసర సమయంలో డయాల్ 100 కాల్స్ పై, పోలీస్ స్టేషన్లో వైర్లెస్ కమ్యూనికేషన్ ద్వారా సమాచారం చేరవేసే విధానం, పోలీస్ స్టేషన్లో (5%0% విధానం) ఆఫీస్ ఫైల్స్ క్రమబద్ధతిగా ఉంచే విధానం, జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్ నమోదు విధానం, పోలీస్ పెట్రోలింగ్ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు తీసుకుంటున్న చర్యల గురించి విద్యార్థులకు ఎస్సై అవగాహన కల్పించారు. అలాగే ప్రస్తుతం సైబర్ నేరాలు పెరిగిపోతున్నందున సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరానికి గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని కోరారు.
ముఖ్యంగా బాల్య వివాహాలు, అపరిచిత వ్యక్తుల నుండి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని, సెల్ఫోన్ అధిక వినియోగం వల్ల ఏర్పడే అనార్థాలు, బాల కార్మిక వ్యవస్థ, పోలీస్ చట్టాల పైన విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు చిన్నతనం నుండి చదువుపై శ్రద్ధ పెట్టి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచనలు సలహాలు సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు డ్రగ్స్ గంజాయి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంతోషి,పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయుల బృందం ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యాన్ని కాపాడు కుందాము ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన -బి.ఆర్.యస్ నాయకులు మామిడిమాడ భాస్కర్



మిడ్జిల్ మేజర్ న్యూస్: పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు సోమవారం రోజు జామ మజీద్ దే హుసేని లో ఇఫ్తార్ దావద్ ను హిందూ సోదరులు మత,సామరస్యానికి ప్రతీక గా ఏర్పాటు చేయడం జరిగింది . అంతకుముందు ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగింది. రంజాన్ మాసంలో ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినందుకు బి ఆర్ యస్ నాయకులు మామిడిమాడ భాస్కర్ మరియు మాజీ ఎంపిపి బరిగెల సుధర్శన్ కు ముస్లిం సోదరులు శాలువాలతో సత్కరించి ,పూల దండాలు వేసి, ధన్యవాదాలు తెలిపారు.
రంజాన్ పండుగ సందర్భంగా మామిడి మాడా భాస్కర్ ,బరిగెల సుదర్శన్ మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ పండుగ పవిత్రంగా భావిస్తారు. హిందువులు దసరా. దీపావళి ,ఉగాది పండుగలు పవిత్రంగా జరుపుకొంటారు. కైస్తావులు క్రిస్టమస్ పవిత్రంగా జరుపుకొంటారు. కనుక మత సామరస్యాన్ని అన్ని వర్గాల ప్రజలు కాపాడుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు ,ముస్లిం మత పెద్దలు ,గ్రామ యువకులు ,హిందూ- ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తి తీర్చిన వనపర్తి మేఘా రెడ్డి



శ్రీరంగాపురం మేజర్ న్యూస్ :సోమవారం శ్రీ రంగాపూర్ మండల కేంద్రంలోని బీసీ కాలనీ లో గత రెండు నెలలుగా ప్రజలు నీళ్లు చాలక ఇబ్బందులు పడుతున్నారని శ్రీ రంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ హరి రాజు కి తెలుపగా శ్రీ హరి రాజు తక్షణమే స్పందించి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశాలతో ఎండాకాలం ప్రజలకు నీటి సమస్య రాకూడదు అని ఈరోజు కొత్త మోటార్ ను బిగించడం జరిగింది. చెప్పిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి మరియు శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజుకి బీసీ కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో శ్రీ రంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ హరి రాజు, మండల ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి ఆశన్న, మరియు బీసీ బోయ కాలనీ ప్రజలు రాఘవేంద్ర, బోరింగ్ బిచ్చన్న, కిట్టు, కురుమూర్తి, బాలరాజ్ మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి నగదు పురస్కారం అందించిన ఎమ్మెల్యే



నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్: మండలంలోని జలాల్ పూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దివంగత రాంపురం సిద్రంరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మార్కెట్ కమిటీ చైర్మన్ రాంపురం సదాశివరెడ్డి ఓ విద్యార్థికి నగదు పురస్కారం అందించారు. రాంపురం కుటుంబంలోని పిల్లలు గత 20 సంవత్సరాల నుంచి వరుసగా పట్టణంలోని శ్రీ హంసవాహిని పాఠశాలలో విద్యాబోధన చేశారు. ఈ క్రమంలో తండ్రి జ్ఞాపకార్థం ఏటా ఆ పాఠశాలలో టాపర్ గా నిలిచిన విద్యార్థికి పదవ తరగతికి సంబంధించిన పూర్తి ఫీజు చెల్లిస్తామని ప్రకటించారు. ఈ క్రమంలో 2024-25 విద్యా సంవత్సరంలో హోమ్ ఎగ్జామ్స్, రివిజన్ టెస్టులు, గ్రాండ్ టెస్ట్, ప్రీ ఫైనల్ తో పాటు పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్ లో ప్రథమ స్థానంలో నిలిచిన వతుగుండ్ల గ్రామానికి చెందిన నితిన్ కుమార్ కు ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, డిసిసి మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి చేతుల మీదుగా నగదు పురస్కారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో పేరు ప్రఖ్యాతులు సాధించాలని సూచించారు. విద్యార్థి దశలోనే చదువుతోపాటు క్రమశిక్షణ, దేశభక్తిని కలిగి ఉండాలని తల్లిదండ్రులు, గురువులను గౌరవించాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే, డిసిసి మాజీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లకు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేష్ కుమార్, పేరెంట్ నర్సింలు, నిర్వహకులు రామపురం వీరేశ్వర్ రెడ్డి, సంపత్ కుమార్, వత్తుగుండ్ల మాజీ సర్పంచ్ హన్మంతు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కోయిలకొండ మేజర్ న్యూస్: . మండలంలోని ఆచార్యపూర్ గ్రామంలో సోమవారం పనులను ప్రారంభించారు. ఎన్ఆర్జిఎస్ నిధుల కింద మంజూరైన నిధులతో సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఏ ఈ వెంకటేష్.. పూజారి దిలీప్ శర్మ. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ హనుమంతు యాదవ్.. గోపాల్ యాదవ్. వెంకటేష్ యాదవ్. శేఖర్. రవి నాయక్. రామస్వామి. అబ్దుల్లా. ప్రభాకర్ యాదవ్. గోవిందు యాదవ్ నారాయణ యాదవ్. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహ నిర్మాణంపై ఎస్.హెచ్.జి మహిళలకు తాపీ మేస్త్రీ శిక్షణ

మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్: రాష్ట్రం లోనే మొదటి సారిగా వినూత్నంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేయుటకుమహబూబ్ నగర్ జిల్లాలో డి.అర్.డి. ఓ ద్వారా గుర్తించిన మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులైన 41 మంది మహిళలకు తాపీ మేస్త్రీ లోమహబూబ్ నగర్ నేషనల్ అకాడమీ ఆప్ కన్స్ట్రక్షన్ ద్వారా (నాక్) హౌసింగ్ కార్పొరేషన్ ఆద్వర్యంలో సోమవారంమహబూబ్ నగర్ మండలం బండమీది పల్లి నిర్మితి కేంద్రం లో నిర్వహిస్తున్న 6 రోజుల శిక్షణా కార్యక్రమం ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ప్రారంభించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు కోసం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం విజయవంతం చేసేందుకు మహిళా స్వయం సహాయక సంఘాల డి అర్.డి ఓ గుర్తించిన మహిళలకు జిల్లాలో తాపీ మేస్త్రీ శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం గురించి. మాట్లాడుతూ శిక్షణ లో నాక్ ద్వారా 5 లక్షల బడ్జెట్ లో నాణ్యత గా ఎలా నిర్మించాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు, కొత్త టెక్నాలజితో ఎలా నిర్మాణం చేయాలి వివరించారు, పేద వారికి ఇల్లు నిర్మించుకోవాలన్న తమ చిరకాల కోరిక ఈ విధంగా నెరవేరుతుంది ఆమె చెప్పారు. వారికి సేఫ్టీ మెటీరియల్, హెల్మెట్ టీ షర్ట్ బ్యాగ్,, బుక్,పెన్ అందించారు.శిక్షణ అనంతరం సర్టిఫికెట్స్ అందజేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పి డి.వైద్యం భాస్కర్, ఏ. ఈ లుతదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లు, మండలం లో సుమారు 700 ఇండ్లు కట్టాల్సి వుంటుందని, మేస్త్రిలు అవసరం అందుకే శిక్షణ నిర్వహిస్తున్నట్లు చెప్పారు, ఎవరైనా శిక్షణ తీసుకోవాలనుకుంటే నాక్ సెంటర్ లో సంప్రదించాలని కోరారు.

## సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంపీడీఓ



నవాబుపేట్ మేజర్ న్యూస్:మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీఓ జయరాం నాయక్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులకు,టిఏలు,ఎఫ్ఏలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలానికి దృష్టిలో ఉంచుకొని,ఉపాధి పని కార్మికులకు ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని,(ఎల్ఆర్ఎస్) ప్లాట్లను క్రమబద్ధీకరించుకునేలా చూడాలని,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాలను తయారు చేయాలని,వేసవిని దృష్టిలో పెట్టుకొని చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని,పశువులకు త్రాగునీటి తొట్టిలను ఏర్పాటు చేయాలని,అంగన్వాడి కార్యకర్తలు వయోవృద్ధుల,వివిధ వైకల్యాలు కలిగిన వారి వివరాలు సేకరించి నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ భద్రూ నాయక్,ఏపీఓ జ్యోతి,ఈసీ నరసింహచారి,మండల పరిధిలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,టీఏలు,ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళతో దురుసుగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు

నవాబుపేట్ మేజర్ న్యూస్: మహిళతో దురుసుగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదైన సంఘటన మండల పరిధిలోని కొల్లూరులో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొల్లూరు గ్రామానికి చెందిన సార పద్మమ్మ(50)అనే మహిళ ఈనెల 23వ,తేదీన ఉదయం ఇంట్లో వంట చేస్తుండగా అదే గ్రామానికి చెందిన దొమ్మరి యాదయ్య అనే వ్యక్తి అకారణంగా పద్మమ్మ ఇంట్లోకి చొరబడి ఇంటి అద్దాలు పగలగొట్టి బూతులు తిట్టాడంటూ,పద్మమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి



రాజాపూర్ మేజర్ న్యూస్ :కుత్నేపల్లి గ్రామ పంచాయతీలో బోడగుట్ట తాండకుచెందిన అంగోత్ రుఖలి బాయి(78)అనారోగ్యంతో మరణించారు.మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.

# క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు : జిల్లా ఎస్పీ యోగేష్



నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ : ప్రస్తుతం ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ నడుస్తున్నందున చాలామంది యువత ఈజీగా డబ్బులు సంపాదించడం కోసం క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడటం జరుగుతుంది. యువత బెట్టింగ్స్ వేసి డబ్బులు నష్టపోయి జీవితాలు నాశనం చేసుకోవద్దని ఆలాంటి వారి పట్ల పోలీసులు కఠిన చర్యలు జరుగుతుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. క్రికెట్ బెట్టింగ్స్ వల్ల యువత ఆర్థికంగా దెబ్బతిని చివరికి సూసైడ్ చేసుకొని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, తమ కుటుంబాలు రోడ్డున పడతాయని తెలిపారు. మరియు వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుంది అని తెలిపారు. కావున యువత ఆలాంటి వాటికి దూరంగా ఉండాలని ఎస్పీ కోరారు. ఐ పి ఎల్ క్రికెట్ బెట్టింగ్ పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని అంతేకాక బెట్టింగ్ నిర్వహించే వారిపై కూడా పోలీస్ నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని ఎస్పీ గారు తెలిపారు. ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లల పై ప్రవర్తన నిఘా ఏర్పాటు చేయాలని పిల్లలు ప్రతి రోజూ వారు చేస్తున్న పనుల గురించి ఆరా తియ్యాలని తెలిపారు. క్రికెట్ మ్యాచ్ ప్రారంభమైన తర్వాత పిల్లల్లో ఏదైనా మార్పు కనిపిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. లేని ఎడల మీ డబ్బులు, పిల్లల ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంటుంది అని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్స్ అనేవి చట్టారీత్యా నేరమని అట్టి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ గారు తెలిపారు.యువకులు క్రికెట్ బెట్టింగ్ మాయలో పడవద్దని జీవితాలు నాశనం చేసుకో వద్దని కోరారు. క్రికెట్ బెట్టింగ్ పాల్పడం కూడా అత్యంత ప్రమాదకరం, నేరం అని వినోదం కొరకు ఆడే ఆటను వినోదముగానే చూడాలనీ, అంతే కాని ఇలాంటి వాటిలో ఇరుక్కొని యువత జీవి తాలను నాశనం చేసుకో వద్దని అన్నారు. క్రికెట్ బెట్టిం గ్, ప్లేయింగ్ కార్డ్స్, బెట్టింగ్ యాప్స్ పట్ల, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని ఎస్పీ హెచ్చరిం చారు.

# సాగునీరు అందించని కాంగ్రెస్ ప్రభుత్వం

▶▶ మంత్రి జూపల్లి నీళ్లు తీసుకెళ్తే చూస్తూ ఏమి చేయలేని స్థితిలో ఎమ్మెల్యే ఉన్నారు

▶▶ కొత్తపల్లి లిఫ్ట్‌ను పరిశీలించిన మాజీ జెడ్పిటిసి కృష్ణయ్య యాదవ్..బి ఆర్ ఎస్ నాయకులు



మదనాపురం మేజర్ న్యూస్ :రైతుల పంట పొలాలకు సాగునీరు అందించలేని ఎమ్మెల్యే జిఎంఆర్ అని మదనాపురం మండలం మాజీ జెడ్పిటిసి కృష్ణయ్య యాదవ్ అన్నారు.సోమవారం నాడు మండలంలోని కొత్తపల్లి గ్రామంలో కురుమూర్తి రాయ ఎత్తిపోతల పథకం ద్వారా విడుదలయ్యే నీటిని పరిశీలించి మాట్లాడారు.కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి రైతుల పంట పొలాలకు సాగునీరు అందిస్తామని ప్రగల్బాలు పలికిన స్థానిక ఎమ్మెల్యేకి బీమా పేస్ 2 కాలువల ద్వారా మంత్రి జూపల్లి కృష్ణారావు నీటిని తీసుకెళ్తుంటే చూస్తూ ఊరికే ఉండడం అంతర్యం ఏమిటని విమర్శించారు.కొత్తపల్లి లిఫ్ట్ ద్వారా నాలుగు గ్రామాల ఆయకట్టు రైతుల పొలాలకు నెల రోజులుగా సాగునీరును అందిస్తేనే పంటలు బాగా పండుతాయన్నారు.గత సీజన్లో లిఫ్ట్ ద్వారా నీటిని ఆలస్యంగా అందివ్వడం వల్ల వరి ఉల్లికోడుతో బాధపడ్డ రైతులు ఎంతోమంది ఉన్నారన్నారు.ప్రస్తుతం వాగులో నీళ్లు లేక అరకొర భాగ్యంగా అందిస్తున్నామన్నట్లు ఉందన్నారు. ఇప్పుడే ఈ పరిస్థితి ఉంటే మండల ప్రజలకు తాగునీటి వసతి పరిస్థితి ఏంటి,సాగునీరు విషయంలో బాధలేంటని ఎద్దేవ చేశారు.అన్ని గమనిస్తున్న స్థానిక ఎమ్మెల్యే ఊకదంపుడు ఉపన్యాసాలతో కలర్ఫుల్ రాజకీయాలకు తెర లేపడం,ప్రజా పాలనలో ప్రజలకు అన్యాయం చేయడం కోసం పని కట్టుకున్నట్లుగా ఉందన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సాగునీటికి తాగునీటికి ఎలాంటి కష్టాలు ఉండేవి కావని నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు తీవ్రంగా ఆందోళనలు చెందుతూ ఉన్నారన్నారు. ఆయకట్టు రైతుల బాధలను తీర్చి వారి పంట పొలాలకు సాగునీరు అందించేందుకు స్థానిక ఎమ్మెల్యే ముందడుగు వేసి అందరికీ మేలు జరిగేలా చూడాలని అన్నారు




కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు బిట్లి యాదగిరి కోఆప్షన్ సభ్యులు చాంద్ పాషా మాజీ సర్పంచులు కురుమూర్తి ఆవుల బాలకృష్ణ అనిమొనీ మాసన్న కొత్తపల్లి రమేష్ రాజ్ కుమార్ శివ శంకర్ టికే కృష్ణ మాజీ ఎంపిటిసి రామచందర్ సీనియర్ నాయకులు విజయేందర్ రెడ్డి భరత్ రెడ్డి గన్నేపల్లి మనోజ్ కుమార్ గడ్డమీద రవికుమార్ ప్రవీణ్ చారి రాము కొత్తపల్లి ఆంజనేయులు మండల నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుపడితే 3 రోజుల జైలు శిక్ష



మహబూబ్ నగర్ క్రైమ్ మెజార్ న్యూస్: మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశాల మేరకు, మహబూబ్ నగర్ టౌన్‌లో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌పై విస్తృత తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి నేతృత్వంలో సోమవారం డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ ద్విచక్ర వాహనాలు నడుపుతున్న 8 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని 2వ తరగతి కోర్టులో హాజరు పరుచగా ఆర్. శశిధర్ ప్రత్యేక జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కేసును పరిశీలించి, నలుగురికి ?1000/-, ఇద్దరికి ?1500/-, ఒకరికి ?2000/- చొప్పున నగదు జరిమానా విధించగా మరొకరికి 3 రోజుల జైలు శిక్ష విధించి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల రోడ్లపై ప్రమాదాలు పెరుగుతున్నాయి మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమ భద్రతను ఇతరుల ప్రాణాలను రక్షించాలి అని హెచ్చరించారు.ప్రజల భద్రతే తమ ప్రధాన లక్ష్యమని భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు కఠినంగా కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు.

# మలుపు వద్ద పొంచి ఉన్న ప్రమాదం

## పట్టించుకోని అధికారులు



కల్వకుర్తి మేజర్ న్యూస్ :కల్వకుర్తి పట్టణంలోని కల్వకుర్తి నుండి జడ్చర్ల ప్రధాన రహదారి ఎల్ఐసి ఆఫీస్ సమీపంలో ఉన్న ఎస్సీ బాలుర హాస్టల్ కు వెళ్లే రహదారి మలుపు ప్రమాదానికి పొంచి ఉందని పట్టణ ప్రజలు వాపోయారు. ఇప్పటికే మలుపు వద్ద అనేక మార్లు ప్రమాదాలు జరిగాయని, పట్టించుకున్న నాథుడే లేడని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు, వాహనదారులు, కాలనీకి వెళ్లే ప్రజలు రాత్రి వేళలో ఆ మలుపు వద్ద డ్రైనేజీలో పడి ఆసుపత్రుల పాలయ్యారని కాలనీ ప్రజలు తమ గోడును విన్నపించారు, మూగ జీవాలు కూడా అందులో పడి మృతి చెందనట్లు తెలిపారు, ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోని మునుముందు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా మలుపు వద్ద కంచే ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలన కు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :క్షయ వ్యాధిని సమూలంగా నిర్మూలిం చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. సోమవారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లోని వీసీ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షయ నారాయణ పేటను వ్యాధి రహిత జిల్లాగా మార్చడానికి మనమంతా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో 14,707 పరీక్షలు నిర్వహించగా 903 కేసులు నమోదు కాగా వాటిలో 185 టార్గెట్ ఉన్నాయని అందులో 183 కేసులు పరిష్కరించి నట్లు తెలిపారు. టీబీ వ్యాధిని అంతం చేసేందుకు అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో డి ఎం ఎచ్ ఓ సౌభాగ్య లక్ష్మి,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిష్టమ్మ సూపరింటెండెంట్ సులోచనమ్మ శ్రీధర్, భీష్మ ఫౌండేషన్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# స్వయం పరిపాలన దినోత్సవం



కృష్ణ మేజర్ న్యూస్ :మండలంలోని హిందూపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్ఎం అఖిల్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులు స్వయం పరి పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ప్రధానో పాధ్యాయురాలుగా శ్రావణి, కలెక్టర్గా హర్షవర్ధన్, డీఈఓ గా జి. శివకుమార్, ఎంఈఓ గా ఆకాష్, ఆనంతరం పలువురు విద్యార్థులు ఉపాధ్యా యులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నిజా ముద్దీన్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అఖిల్ కుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మారెమ్మ, ఉపాధ్యాయుల బృందం ,విద్యార్థులు పాల్గొన్నారు.